# చరిత్రలో మూడు అతి ముఖ్యమైన దినములు

## చదువుటకు నియమించినవి #41

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).
  H. శుక్రవారం: యేసు మరణ దినం (కొనసాగింది).
    10. యేసు దేహం సమాధి చేయబడింది.
      ఎ. ఆయన మరణం తిలకించబడింది (మత్తయి 27:55, 56; మార్కు 15:40, 41; లూకా 23:49).
      బి. ఆయన మరణం నిర్ధారించబడింది (యోహాను 19:31-37).
      సి. ఆయన మృత దేహం సమాధి చేయబడింది (మత్తయి 27:57-60; మార్కు 15:42-46; లూకా 23:50-54; యోహాను 19:38-42).
      డి. ఆయన సమాధి తిలకించబడింది (మత్తయి 27:61; మార్కు 15:47; లూకా 23:55, 56ఎ).
  I. శనివారం: యేసు మరణాంతర దినం.
    1. ఆయన శిష్యులు భయపడ్డారు (లూకా 23:56బి; యోహాను 20:19ఎ చూడు).
    2. ఆయన శత్రువులు ఆత్రుతగా ఉన్నారు (మత్తయి 27:62-66).

VIII. క్రీస్తు పునరుత్థానము, ప్రత్యక్షతలు, ఆరోహణం.
  A. ఆదివారం: క్రీస్తు పునరుత్థాన దినం.
    1. ఖాళీ సమాధి
      ఎ. స్త్రీలు, ఖాళీ సమాధి (మత్తయి 28:1-8; మార్కు 16:1-9; లూకా 24:1-11: లూకా 24:22-24; యోహాను 20:1లను చూడు).

### పరిచయం

మన గతపాఠం క్రీస్తు ప్రభువు మరణంతో ముగించబడింది. మన రక్షణను సాధ్యంచేయు (రోమా. 5:10) - ఆయన మరణం - కీలకమైన సువార్త వాస్తవాలలో ఒకటైయుంది (1 కొరింథీ. 15:1, 3). మిగిలినవి ఆయన సమాధి, పునరుత్థానాలు

(1 కొరింథీ. 15:4). ఈ ప్రసంగంలో[1] క్రీస్తు సిలువపైనున్న చివరి గడియలు, కొత్త సమాధిలో ఆయనను పాతిపెట్టడం, పునరుత్థానానికి సంబంధించిన తొలి దృశ్యాలు చర్చించ బడతాయి. శుక్రవారపు ముగింపు గడియలు (ఆయన మరణం); శనివారం, ఆయన మృత దేహం సమాధిలో ఉండిన కాలం – ఆదివారం, ఆయన మృతులలోనుండి లేవడం ఈ పఠనంలో సూచింపబడుతుంది. చరిత్రలో ఈ మూడు దినాలు అతిముఖ్యమైన దినాలైయుంటాయి. ఈ మూడు దినాల్లో జరిగినవే మన నిరీక్షణకు ఆధారమైయున్నాయి.

## శుక్రవారపు ముగింపు: మితిమీరిన బాధా సమయం (మత్తయి 27:55-61; మార్కు 15:40-47; లూకా 23:49-56; యోహాను 19:31-42)

### నమ్మకస్థులైన స్త్రీలు

మన గత పాఠంలో, "క్రీస్తు సిలువ ఎదుట నిలిచిన" నలుగురు స్త్రీలను గుర్తించాం. వారు: ఆయన తల్లి; ఆయన తల్లి సహోదరి (సలోమేయైయుండవచ్చు); క్లోపా భార్యయైన మరియ; మగ్దలేనే మరియ అనువారు (యోహాను 19:25).[2] ఆ దృశ్యం నుండి క్రీస్తు ప్రభువు తల్లిని యోహాను వెలుపలికి నడిపించినప్పుడు (యోహాను 19:27), తక్కిన స్త్రీలు జన సమూహం దగ్గరకు వెళ్లినట్టున్నారు. ఈ పాఠం ఆరంభమౌతుండగా, మనం యిలా చదువుతాం,

> యేసుకు ఉపచారము చేయుచు గలిలయనుండి ఆయనను వెంబడించిన అనేకమంది స్త్రీలు అక్కడ దూరము నుండి చూచుచుండిరి. వారిలో మగ్దలేనే మరియయు యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు, జెబెదయ కుమారుల తల్లియు ఉండిరి (మత్తయి 27:55, 56; మార్కు 15:40, 41; లూకా 23:49).

ఉత్తమురాండ్రగు ఈ స్త్రీలు గలిలయలో ప్రభువుకు పరిచర్య చేసియు (మార్కు 15:41; లూకా 8:2, 3 చూడు). ఆయన మరణ సమయములో సహా ఆయనను విడిచిపెట్టలేదు. కనీసం వారిలో యిద్దరు ఆయన మరణానికి (మత్తయి 27:55, 56; మార్కు 15:40, 41), ఆయన సమాధికి (మత్తయి 27:61; మార్కు 15:47; లూకా 23:55), ఆయన పునరుత్థానానికి సాక్షులైయున్నారు (మత్తయి 28:1–10).

### పొందికలేని నాయకులు

క్రీస్తు రమారమి సాయంకాలం 3 గంటలకు చనిపోయారు (మత్తయి 27:45–50 చూడు) – సూర్యాస్తమయానికి కొన్ని గంటలకు ముందుగా యిది జరిగింది. దానితో సబ్బాతు ఆరంభం కానుంది. అలాటి నూతన దినం రాబోతున్నదన్న విషయం

ఎదురుచూచిన "యూదులు (యూదా మత నాయకులు), తొందరపడుతున్నారు. ఆ దినము సిద్ధపరచు దినము; మరుసటి విశ్రాంతి దినము మహా దినము గనుక ఆ దేహములు విశ్రాంతి దినమున సిలువమీద ఉండకుండునట్లు, వారి కాళ్లు విరుగగొట్టి వారిని తీసివేయించుమని యూదులు పిలాతును అడిగిరి" (యోహాను 19:31). ఈ వచనం దీర్ఘంగా ఉంది; దీనికి కొంత వివరణ అవసరమైయుంటుంది:

"*సిద్ధపరచు దినము.*" సబ్బాతు దినానికి ముందు (ఆరవ దినము, మన శుక్రవారానికి అటుయిటుగా ఉండే దినం) సబ్బాతు కొరకు సిద్ధపడే దినం (వారి సబ్బాతు మన శనివారానికి అటుయిటుగా ఉండే రోజు).

"*ఆ దేహములు విశ్రాంతి దినమున సిలువ మీద ఉండకుండునట్లు.*" అంటే, ధర్మశాస్త్రం యిలా అంటుంది,

> మరణ శిక్షకు తగిన పాపము ఒకడు చేయగా అతని చంపి మ్రానుమీద వ్రేలాడదీసినయెడల అతని శవము రాత్రివేళ ఆ మ్రాను మీద నిలువకూడదు. వ్రేలాడదీయబడినవాడు దేవునికి శాపగ్రస్తుడు గనుక నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న దేశమును నీవు అపవిత్రపరచకుండునట్లు, అగత్యముగా ఆ దినమున వానిని పాతిపెట్టవలెను (ద్వితీయో. 21:22, 23; యెహోషువ 8:29; 10:26, 27 చూడు).

"వ్రేలాడదీయడమనేది" గొంతుకు ఉరితీయడమైన కావచ్చు లేక నేలనాటిన కొయ్యకు కొరతవేయడం కావచ్చు, అయితే యూదులు దీనిని సిలువ వేయడానికి కూడా వర్తింపజేశారు (గలతీ. 3:13). ద్వితీయో. 21 ప్రకారం, గొల్గొతాలో ఆ శుక్రవారం నాడు సూర్యాస్తమయానికి ముందే సమాధి చేయబడాలి.[3]

"*విశ్రాంతి దినము మహా దినము గనుక.*" ఆది భాషలో "ఆ సబ్బాతు దినము గొప్పది" అని ఉంది. "అది ప్రత్యేకమైన దినము" అని శ్రీ౹జ అంటుంది. "సబ్బాతులన్నీ ముఖ్యమైనవే," కాని పస్కాదినాల్లో వచ్చే సబ్బాతు అధికమైన ప్రత్యేకతను పొందుతుంది. పైగా, ఈ ప్రత్యేకమైన సబ్బాతుకు అధికమైన ప్రాముఖ్యత యివ్వబడింది ఎందు కంటే, వారం పొడుగున ఆచరించబోయే పులియని రొట్టెల పండుగకు యిది ఆరంభమైయుంది.[4]

"*వారి కాళ్లు విరుగగొట్టించి వారిని తీసివేయించుమని.*" సిలువవేయబడిన వాడు దినాలు తరబడి శ్రమననుభవించాలని రోమీయులు కోరుకుంటారు. అయితే వారికాళ్లు విరుగగొట్టి మరణం తొరపెట్టవలసినట్టు పరిస్థితులు కూడివచ్చాయి. సిలువమీద ఉన్నవారు తమ కాళ్లను తన్ని దేహాన్ని పైకి లేపుకొని గాలి పీల్చవలసిన (శ్వాసించవలసిన) పరిస్థితుల్లో,[5] కాళ్ళు విరుగగొట్టితే, శ్వాస ఆడక వారు త్వరగా చనిపోతారు.

"*దేహాలను సిలువపైనుండి త్వరగా దింపడం,*" మాత్రమే గాక, ఆ దేహాలను త్వరగా పాతిపెట్టునట్లుగా యూదుల నాయకులు రోమీయులను కోరుకున్నారు. ఆ మృతదేహాలను తాకడంద్వార ఆచారబద్ధమైన అపవిత్రత తాము పొందకుండాలని యూదా మతాధికారులు జాగ్రత్త పడ్డారు (సంఖ్యా. 19:11). రోమీయులకు టాస్ వేసి ఎక్కడో ఒకచోట నేరస్థులను సమాధి చేసే అలవాటుంది.

మరోసారి యూదా మత నాయకులు వారి హిపోక్రసిని బయట పెట్టుకున్నారు.

"సబ్బాతుకు ప్రభువైన" వానిని సిలువవేయించడానికి వెనుకాడలేదు సరిగదా (మత్తయి 12:8; మార్కు 2:28), ఇప్పుడు సబ్బాతును అపవిత్ర పరచడం విషయంలో అక్కరకూడా చూపుతున్నారు.

**మెలకువగల సైనికులు**

యూదుల మనవిని అంగీకరించి కల్వరికి పిలాతు ఆదేశాలు జారీ చేశాడు. "కాబట్టి సైనికులు వచ్చి ఆయనతో కూడ సిలువేయబడిన మొదటివాని కాళ్లను రెండవవాని కాళ్లను విరుగగొట్టిరి" (యోహాను 19:32). క్రూరమైన ఈ కార్యమును బరువైన కొయ్యసమ్మెటతో చేసియుండవచ్చు. "వారు యేసునొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతిపొందియుండుట చూచి ఆయన కాళ్లు విరుగ గొట్టలేదు" (యోహాను 19:33).

క్రీస్తు చనిపోయినట్టు సైనికులు కేవలం ఊహించలేదు. ఆయన చనిపోయినట్టు నిశ్చయించడానికి గాను, "సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను" (యోహాను 19:34ఎ). ఆయనకు స్పర్శ ఉందోలేదో తెలిసికొనడానికి వారు కేవలం దేహాన్ని సూదితో గుచ్చలేదు. ఈటెను ఆయన ప్రక్కలోనుండి గుండెలోనికి నెట్టారు. అది చెయ్యి లోనికి దూర్చ గలిగినంత పెద్ద గాయమయ్యింది (యోహాను 20:25, 27). సిలువపైనుండి ఒక వ్యక్తిని దింపకముందు ఆ వ్యక్తి చనిపోయాడని తీర్మానించడం సైనికుల బాధ్యత గనుక, ఆ ఈటె ప్రక్కటెముకల మధ్యగుండా గుండెలోనికి నెట్ట బడియుంటుంది.[6] "తన ప్రాణాన్ని పణంగా పెట్టి ఆ సైనికుడు యేసు నిస్సంశయంగా మరణించినట్లు నిశ్చయించుకున్నాడు."[7]

క్రీస్తు ఎముకలలో ఒకటైనను విరువబడలేదనే వాస్తవం పాతనిబంధన ప్రవచనాన్ని నెరవేర్చింది (యోహాను 19:36; కీర్తన. 34:20).[8] అలాగే ఆయన ప్రక్కన పొడువబడిన వాస్తవం కూడా నెరవేర్చబడింది (యోహాను 19:37; జెకర్యా 12:10).

క్రీస్తు ప్రక్క చీల్చబడినప్పుడు, "వెంటనే రక్తమును నీళ్లును కారెను" (యోహాను 19:34బి). శవంలో నుండి రక్తం కారదు గనుక, ఈ ప్రత్యేకమైన సంభవానికి వైద్య సంబంధమైన వివరణను పొందడానికి వ్యాఖ్యాన కర్తలు ప్రయాసపడ్డారు. శరీరంలోని ద్రవాలు యిలా కారడానికి (స్రవించడానికి) క్రీస్తు గుండెపగిలి చనిపోయారని వివరిస్తారు (కీర్తన 69:20 చూడు).[9] ఈలాటి వైద్యవివరణలోని లోపమేమంటే, ప్రభువు యొక్క మృతదేహము సహజంగా కుళ్లిపోనారంభించినట్టు భావించబడింది. అయితే అటు పేతురు, యిటు పౌలు కూడా క్రీస్తు వారి మృతదేహం "కుళ్లుపట్టలేదని" ఉద్ఘాటించారు (అపో. 2:31; 13:37).

దైవప్రేరేపితము కాని ఆది క్రైస్తవ రచయితలు ఈ రక్తము నీళ్లు అనే వాటికి మర్మమైన గురుతులను చూచారు. "రక్తము, నీళ్లు అనే మాటలో ప్రభురాత్రి భోజనము బాప్తిస్మమనేవి ప్రభువు"నుండి వచ్చినవని వారు తలంచారు. కొందరు యోహాను 19:34ను 1 యోహాను 5:6, 8లతో జత చేస్తున్నారు[10] అయినా, యోహాను 19:34లో అలంకారంతో కూడిన ఈలాటి వ్యాఖ్యానం ఉద్దేశించబడినట్టు ఏ సూచనయు లేదు.

మనపాపముల కొరకు ప్రభువు చనిపోయిన మిస్టరీలోని భాగంగా రక్తము, నీళ్లు

అనే వాటిని అంగీకరించి – వాటిని అక్కడితో వదలి వేయాలి. రక్తము – నీళ్ళు అనే విషయాంశాలు మానవ అనుభవాలకు అతీతమైనందున, ఈ సంఘటనకు యోహాను సాక్షీభూతంగా ఋజువు నిలిపాడు (యోహాను 19:35).

యోహానుని గురించిన స్పష్టమైన వర్ణన ఒక ఉద్దేశాన్ని నెరవేర్చుతుంది: అదేమంటే – యేసు నిజంగా మరణించారు అనేది – తరువాత తన శిష్యులచే ఉజ్జీవింపజేయబడునట్టుగా, ఆయన మూర్చిల్లలేదు.[11] వైద్య ప్రచురణలో ఈ మాటలున్నాయి:

> తన ప్రక్కలో గాయం చేయబడక ముందే యేసు మరణించాడని చారిత్రక, వైద్య సంబంధమైన బరువైన రుజువు తేటగా ఉంది ... అలాగే, యేసు సిలువలో మరణించలేదనే ఊహలపై చేసే వ్యాఖ్యానాలు నవీన వైద్యానికి అసమ్మతంగా ఉంటుంది.[12]

## ధైర్యవంతులైన శిష్యులు

సిలువ వేయబడిన ముగ్గురు చనిపోయినట్టు సైనికులు నిర్ధారించిన పిమ్మట నిలువు కొయ్యమీదనుండి వారిని దింపిన తరువాత కార్యాచరణపై ఇష్టం లేక ఆ మృతదేహాలను, పడవేయబూనినట్టున్నారు. దానిని ఎవరు కావాలని కోరుకొననట్టయితే, క్రీస్తు దేహానికి అదే గతి పట్టి యుండేదే. అయితే ఒక వ్యక్తి ముందుకు వచ్చాడు – ఆయన కుటుంబంలోని వాడు కాడు, తన అపొస్తలులలో ఒకడు కాడు – “యూదుల భయమువలన రహస్యముగా యేసు శిష్యుడైన”వాడు (యోహాను 19:38). ఆశ్చర్యకరంగా అతడు క్రీస్తు మరణించాలని శాసించిన మహాసభలోని సభ్యులలో ఒకడు (మార్కు 15:43; లూకా 23:50)!

అతడు “అరిమతయియ యోసేపు” (మార్కు 15:43; యోహాను 19:38; మత్తయి 27:57) అరిమతయియ యూదయలోని ఒక పట్టణం (లూకా 23:51[13]) అది యెరూషలేమునకు ఉత్తరాన సమరయ సరిహద్దు పట్టణాల్లో ఒకటైయుండవచ్చు.[14] ఈ యోసేపు “ధనవంతుడైయుండినట్టు” మత్తయి వర్ణించాడు (మత్తయి 27:57). ఇతని ద్వారా యెషయా 53:9 నెరవేర్పులోనికి వచ్చింది: “అతడు మరణించినపుడు భక్తిహీనులతో జదొంగలిద్దరిత్తో అతనికి సమాధి నియమింపబడెను. ధనవంతుని జయోసేప్టు యొద్ద అతడు ఉంచబడెను” అతడు సజ్జనుడును నీతిమంతుడునైయుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక “దేవుని రాజ్యము కొరకు కనిపెట్టుచుండినవాడు” (లూకా 20:50, 51; మార్కు 15:43). మెస్సీయ తన రాజ్యమును స్థాపించునని ఎదురుచూచువారిలో అతడొకడు. అతడు యేసే ఆ మెస్సీయ అని గుర్తించినవాడు (మత్తయి 27:57; యోహాను 19:38 చూడు).

విషాదమేమిటంటే, యోసేపు యేసునందు తన విశ్వాసాన్ని ధైర్యంగా చాటలేనివాడై యున్నాడు. మహా సభలో “అతడు ఘనతవహించిన ఒక సభ్యుడై” (మార్కు 15:43) యున్నందున తన విశ్వాసాన్ని వ్యక్తపరిస్తే, తన అంతస్థుకే ప్రమాదం వాటిల్లుతుందని అతడెరుగును. పైగా యూదుల సమాజంలోనుండి అతడు వెలివేయబడే ప్రమాదం కూడా ఉండింది (యోహాను 9:22[15]). లూకా ప్రకారం, సన్‌హెడ్రిన్ ప్రభువును నేరస్థుడని

తీర్చినప్పుడు, యోసేపు "వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతించ"లేదు (లూకా 23:51)[16] – కాని అతడు ప్రభువుపట్ల వాదించినవాడు కూడా కాదు.

అయితే ప్రభువు దేహం "మరుగు పడిన ఏదో ఒక గుంటలోనికి పడవేస్తారని అతడు తలంచినప్పుడు,"[17] యోసేపు "ధైర్యము తెచ్చుకొని పిలాతునొద్దకు వెళ్లాడు" (మార్కు 15:43బి). అతడు అన్నింటికీ తెగించి, "తాను యేసు దేహమును తీసికొని పోవుటకు పిలాతునొద్ద సెలవడిగెను" (యోహాను 19:38బి).

యూదా మత ప్రధాన న్యాయస్థాన సభ్యునివద్ద నుండి ఆ మనవి వచ్చినందుకు పిలాతు ఆశ్చర్యపడియుండవచ్చు. యేసు అంతలోనే చని పోయెనను సంగతికూడా పిలాతును ఆశ్చర్యపరచింది (మార్కు 15:44ఎ). క్రీస్తు మృతిపొందిన విషయాన్ని గూర్చి శతాధిపతి నిశ్చయం చేసినందున, "యోసేపునకు ఆ శవము నప్పగించెను" (మార్కు 15:44బి, 45; మత్తయి 27:58బి; యోహాను 19:38సి).

యోసేపు పిలాతు నుండి అంగీకారం పొందే సమాయానికి ప్రొద్దు గ్రుంకబోతోంది (అంటే సబ్బాతు ఆరంభం కాబోతుందన్న మాట) (మత్తయి 27:57ఎ; మార్కు 15:42; లూకా 23:54). యోసేపు త్వరగా పని ముగించవలసియుంది. "అతడు నారబట్ట కొన" గా (మార్కు 15:46), ఆ మహా సభకు సంబంధించిన మరొక సభ్యుడైన, నీకొదేము (యోహాను 7:50), అవసరమైన సుగంధ ద్రవ్యాలను సమకూర్చి తెచ్చాడు (యోహాను 19:39). మనం నీకొదేమును యోహాను 3:1–21; 7:50–52ల్లో ముందుగా కలిసికొన్నాం.[18] ఈ యిద్దరు మనుష్యులు ప్రభువు మృతదేహాన్ని ప్రేమ పూర్వకంగా పాతి పెట్టడంలో కొంత వింత ఉంది. "శిష్యులుగా ఉండడానికి భయపడనివారు ప్రభువు దేహాన్ని అడగడానికి భయపడగా, శిష్యులుగా ఉండ భయపడినవారు ఈ పనికి పూనుకున్నారంటే వింతగానే ఉంది."[19]

క్రీస్తు చేతులలోనుండి కాళ్లలో నుండి కఠినమైన మేకులను తొలిగించి, సిలువ పై నుండి[20] క్రీస్తువారి మృతదేహాన్ని యోసేపు క్రిందికి దించి, నారవస్త్రముతో దాని చుట్టి (మత్తయి 27:59; మార్కు 15:46; లూకా 23:53ఎ చూడు). తరువాత అతడు "ఆ దేహాన్ని తీసికొని వెళ్లాడు" (యోహాను 19:38).

గొల్గొతా సమీపంలో "ఒక తోట యుండెను; ఆ తోటలో ఎవడును ఎప్పుడును[21] ఉంచబడని క్రొత్త సమాధి యొకటి ఉండెను"[22] (యోహాను 19:41). తాను "రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధి అది"[23] (మత్తయి 27:60).[24] యోసేపు నీకొదేములకు ఎక్కువ సమయము లేనందున "సమాధి దానికి సమీపంలోనే ఉన్నందున" (యోహాను 19:42), క్రీస్తు మృతదేహాన్ని అక్కడికి తీసికొని వెళ్లడానికి తీర్మానించుకొన్నట్టున్నారు.[25] ఆ చోటికి క్రీస్తు దేహం తరలించబడినప్పుడు, వారితోకూడ యిద్దరు స్త్రీలున్నారు (లూకా 23:55; మత్తయి 27:61).

మహాసభ సభ్యులలోని యిద్దరును (మత్తయి 27:60; మార్కు 15:46; లూకా 23:53; యోహాను 19:42). యేసు దేహమును సమాధిలో ఉంచి, వారి ఆచరణకు సిద్ధపడ్డారు. "ఆ సమాధి కార్యక్రమం యూదులు పాతి పెట్టే మర్యాద చొప్పున జరిగింది" (యోహాను 19:40బి); (ఐగుప్తువంటి) కొన్ని నాగరికతలలో జరుగుచుండి నట్టు, ఆ

దేహంలో నుండి అంతర అవయవాలు ఏవియు తొలిగించబడలేదు.

యూదుల ఆచారం ప్రకారం, వారు తొలుత ఆ దేహాన్ని కడిగి, ఎండిపోయిన రక్తము, ఉమ్మి, మరియు తుంపరులను తొలిగిస్తారు. తరువాత "సుగంధ ద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి" (యోహాను 19:40ఎ). ముఖము తప్ప మిగిలిన దేహమంతయు కనబడకుండ గుడ్డతో[26] చుట్టి ఉంటుంది (యోహాను 11:44 చూడు). తరువాత సుగంధ ద్రవ్యాలు ఆ నారబట్టలో గుండ దిగునట్టు పైన పూయబడుతుంది. ఈ పని నిమిత్తము నీకొదేము బోళముతో కలిపిన అగరు రమారమి నూట ఏబది సేర్లయెత్తు తెచ్చెను (యోహాను 19:39).[27]

ఈ యిద్దరు మనుష్యులు త్వరత్వరగా ప్రభువు శరీర కర్మను చేస్తూ ఆచార విధులను బట్టి అపవిత్రులుగా ఎంచబడ్డారు (సంఖ్యా. 19:11). వీరు చేసిన పనివల్ల మిగిలిన పులియని రొట్టెల పండుగలో పాలుపంచుకోలేక పోయినా, వారు దాన్ని పెద్దగా పట్టించు కున్నట్టులేరు.

వారికున్న సమయంలో, యోసేపు, నీకొదేము అనేవారు – తాము చేయ గలిగినదంతా చేసినమీదట, యేసు ముఖమునకు అడ్డంగా చిన్న వస్త్రాన్ని వేశారు (యోహాను 20:7; 11:44 చూడు). దాన్ని తల రుమాలు అని అన్నారు. చీకటి పడుతూ ఉండగా, "పెద్దరాయి ఆ సమాధి ముఖద్వారమునకు మూతగా" యోసేపు వగైరాలు పొర్లించారు. "ఆ రాయి[28] ఎంతో పెద్దది" (మత్తయి 27:60బి; మార్కు 16:4).[29]

### అసంతృప్తి చెందిన స్త్రీలు

ఆ మనుష్యులు "సమాధికి ఎదురగా కూర్చుండి" ఏదో వినియుంటారు గాని, గొల్గొతా నుండి వారిని వెంబడించిన యిద్దరు స్త్రీలను వారు పట్టించుకోక పోయి ఉండవచ్చు: మగ్దలేనే మరియయు యాకోబు యోసేపు అనువారు తల్లియు (మత్తయి 27:61; మార్కు 15:40, 47లను చూడు).[30] యోసేపు నీకొదేములు పడుతున్న ప్రయాసలను ఆ స్త్రీలు చూచారు (లూకా 23:55) వారు వాటితో పూర్తిగా సంతృప్తి పడినట్టులేరు. వారు ఆ తోట నుండి యెరూషలేములో వారెక్కడ బస చేస్తున్నారో అక్కడికి తిరిగివచ్చి, "సుగంధ ద్రవ్యములను పరిమళతైలములను సిద్ధపరచారు" (లూకా 23:56ఎ). ప్రభువు దేహానికి సుగంధాలు పూయాలనే పనిని పూర్తిచేయడానికి సబ్బాతు అనంతరం తిరిగి రావాలని వారు ఉద్దేశించినట్టున్నారు (లూకా 23:56బి; మార్కు 16:1).

## శనివారము: నిరాశ చేసికొన్న కాలం

## (మత్తయి 27:62-66; లూకా 23:56బి; యోహాను 20:19ఎ)

### చురుకుగా లేని స్నేహితులు

ఆ స్త్రీలు "ఆజ్ఞచొప్పున విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి" (లూకా 23:56బి).

క్రీస్తును వెంబడించిన వారికందరికి, అది నిరాశ దినముగా మిగిలిపోయింది, వారు "దుఃఖపడి యేడ్చుచుండిరి" (మార్కు 16:10). యూదులకు భయపడి "తాము కూడియున్న యింటి తలుపులు మూసికొని" యుండిరి (యోహాను 20:19; శ్రీ।జ చూడు). "యోసేపు సమాధిలో యేసు దేహంతో పాటు వారి ఆశలన్నిటిని సమాధి చేశారు."[31] "వారిది రెండంతల దుఃఖం. వారు తమ ప్రియ స్నేహితుని నిరాదరించి చంపించినందుకు దుఃఖించారు. అయితే దానికంటెను మిన్నగా, వారు జరిగిన దాని కంతటికి దిగ్భ్రాంతులయ్యారు, వారి విశ్వాసానికి గ్రహణం పట్టుకుంది."[32] క్రీస్తు ముందుగా సూచించినట్టే, వారు కాపరిలేని గొర్రెల వంటివారయ్యారు (మత్తయి 26:31; మార్కు 14:27).

**చురుకుగానున్న శత్రువులు**

సబ్బాతు దినాన క్రీస్తు శిష్యులు ఏమి పాలుపోకుండా కాలం గడిపియుంటారుగాని, ఆయన శత్రువులు అలాకాదు, "మరునాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ప్రధానయాజకులును పరిసయ్యులును పిలాతు నొద్దకు కూడివ"చ్చారు (మత్తయి 27:62).[33] ఈ మీటింగు పొద్దుగుంకే సమయానికి, సబ్బాతు దినారంభమందు జరిగియుండవచ్చు. క్రీస్తు సమాధివద్ద కాపలాలేకుండా ఒక్కరాత్రైనా ఉండరాదని మహాసభ సభ్యులు అనుకుని ఉంటారు.

ఆ యూదా మతనాయకులు పిలాతుతో, "– అయ్యా, ఆ వంచకుడు, సజీవుడైయుండినప్పుడు మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపక మున్నది ... అని అన్నారు" (మత్తయి 27:63). వారి ప్రతిపాదన బహుగా గుర్తింపతగినది. మృతులలోనుండి లేచివచ్చెదరన్న విషయం ప్రభువు తన శిష్యులకు తేటగా తెలిపారు (మత్తయి 16:21; 17:22, 23; లూకా 18:31–33) – అయితే వారు దానిని గ్రహింపరైరి (మార్కు 9:9, 10). మరోవైపు తన శత్రువులతోపాటు బహు జనులు ఉన్న సమయంలో ఆయన పునరుత్థానాన్ని గూర్చి అన్యాపదేశంగా పలికారు (మత్తయి 12:39, 40; 16:4; యోహాను 2:19–21; 10:17, 18) – కాని యూదా మతనాయకులకు తప్పకుండా సందేశం అందింది![34] వారు ప్రభువు మాటలు నమ్మకపోయినా, "మూడు దినాల తరువాత లేస్తానని" అన్నట్టు వారు వాటిని జ్ఞాపకం ఉంచుకున్నారు.

కాబట్టి వారు గవర్నరు ఎదుట యిలాగు మనవి చేశారు: "మూడవ దినమువరకు,[35] సమాధిని భద్రముచేయ నాజ్ఞాపింపుము; వాని శిష్యులు వచ్చి వానిని ఎత్తుకొని పోయి – ఆయన మృతులలో నుండి లేచెనని ప్రజలతో చెప్పుదురేమో; అప్పుడు మొదటి వంచనకంటె కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి" (మత్తయి 27:64). అవసరమైనప్పుడు వంచన చేయడానికి మహా సభ సభ్యులు వెనుకాడనివారైనందున (మత్తయి 26:59), అవకాశమిస్తే క్రీస్తు శిష్యులు కూడా అలా చేస్తారని వారు ఊహించారు. (మనవలెనే యితరులు కూడా ఆలోచిస్తారని మనలో ఎక్కువ మంది ఊహిస్తాం)

"కావలివారున్నారు గదా" అని పిలాతు బదులిచ్చాడు (మత్తయి 27:65ఎ). "మీకు దేవాలయపు కావలివారున్నారు గదా, వారిని ఉపయోగించుకొండి" అని పిలాతు అన్నట్టు

కొందరు ఊహించారు. అయితే తరువాత జరిగిన దాన్ని బట్టి రోమా కావలి వారిని యిచ్చి సహాయపడడానికి పిలాతు అంగీకరించినట్టు తేలుతుంది.[36] "మీరు వెళ్లి మీ చేతనైనంత మట్టుకు సమాధిని భద్రము చేయుడని వారితో చెప్పెను" (మత్తయి 27:65బి).

(యాజకులు) "వారు వెళ్లి కావలివారిని కూడ ఉంచుకొని, రాతికి ముద్రవేసి సమాధిని భద్రముచేసిరి" (మత్తయి 27:66ఎ). అది వారికి చేతనైనంత భద్రత,[37] దానికి "ముద్ర" వేశారంటే ఏమి చేశారో సరిగా చెప్పవల్లపడదు (మత్తయి 27:66సి). ముద్రవేయడంలోగల ఉద్దేశం ఇతరులెవ్వరూ దాని జోలికి పోకుండేలా చేయడమే. అలా ఎవరైనా దాని జోలికి పోతే మరణమే గతియౌతుంది.[38] చివరిగా, సమాధి చుట్టు రోమాసైనికులు కావలివారుగా నిలిచియున్నారు (మత్తయి 27:66బి).[39] మూడు దినాలు "క్రీస్తు మృత దేహం సమాధిలో భద్రంగా" ఉంటుందనే నిశ్చయంతో నాయకులు సమాధిని విడిచిపోయారు.

## ఆదివారం మొదటి భాగం: అపనమ్మిక సమయం
## (మత్తయి 28:1-8; మార్కు 16:1-9; లూకా 24:1-11)

సబ్బాతు నిట్టూర్పుతో ముగిసింది; వారంలోని మొదటి దినం గీతముతో ఆరంభయ్యింది. శిష్యులు తమ నిరాశ నుండి తొలగడానికి సమయం పట్టింది. ఆయన మృతులలో నుండి లేచిన వాస్తవాన్ని అంగీకరించడానికి చాల కష్టమయ్యింది.

**అద్భుతం**

"సువార్త రచయితలలో ఏ ఒక్కరును – పునరుత్థానం అద్భుతాలన్నిటిలో మహాగొప్ప అద్భుతమని వర్ణించలేదు ... మహా గొప్ప పవిత్రమైన ఈ దృశ్యము మరుగున పడింది."[40] కేవలం "ఆదివారమున పెందలకడ" ఆయన లేచాడని మాత్రమే మనం చదువుతాం (మార్కు 16:9).[41] సూర్యోదయానికి ముందుగా పునరుత్థానం జరిగినట్టు గుప్తం చేయబడింది (యోహాను 20:1).[42]

క్రీస్తు మరణించినప్పుడు, ఆయన ఆత్మ అదృశ్య లోకములోనికి వెళ్లింది (లూకా 23: 43;[43] అపొ. 2:27, 31), ఆయన మృతదేహము సమాధిలో ఉంచబడింది. ఆ రాత్రి ఎప్పుడో ఒకసారి ఆయన దేహం రూపాంతరం పొందింది,[44] ఆయన ఆత్మ తిరిగి వచ్చింది. "శుక్రవారం సాయంకాలం 3 గంటల వేళ, ఆయన తన ఆత్మను నమ్మకంగా తండ్రికి అప్పగించారు ... తిరిగి ప్రవేశించి, తన మృతదేహాన్ని పునర్జీవింప జేశాడు"[45] "ఆయన మృతులలోనుండి లేచాడు" (అపొ. 10:41),[46] ప్రేత వస్త్రములను[47] తీసివేసి – "మరెన్నడు మరణించకుండ" లేచాడు (రోమా. 6:9). వర్ణింపనశక్యమైన దానిని పీటర్ మార్షల్ కల్పనాత్మకమైన కవితతో వర్ణించాడు:

> ... సూర్యాస్తమయము సూర్యోదయమునకు నడుమ తటాలున ఒక సమయంలో,
> అరిమత్తయికి చెందిన క్రొత్త సమాధి వద్ద అదృశ్యశక్తుల చప్పుడు జరిగింది

తోటలో సంచరించుచుండిన దేవుని ఊపిరికి గలగలలు వినిపించాయి
చల్లని రాతి బండమీద పెట్టబడిన మృత దేహంలోనికి కొలతలేనంత
బలీయమైన ఊపిరి తిరిగి ఊదబడింది;
దానితో మృతుడైన మనిషి లేచి నిలిచాడు.
ప్రేత వస్త్రములతో సమాధి ముఖద్వారము నుండి బయటికి వచ్చాడు
గాయపడిన తన పాదములపై ఆయన కొంచెంసేపు నిలిచారు
నిరంతరం సజీవుడైయుండునట్లు మంచుతో తడిచిన
తోట వెలుపలికి నడిచిపోయాడు.[48]

## వర్తమానికుడు

పునరుత్థానానంతరం ఏదో ఒక సమయంలో, అది యింకను రాత్రిగా ఉండగానే (మత్తయి 28:1; యోహాను 20:1), "పెద్ద భూకంపం కలిగింది, పరలోకము నుండి దేవుని దూత దిగి వచ్చాడు" (మత్తయి 28:2). క్రీస్తు వెలుపలికి వచ్చునట్టు ఆ దూత రాయి పొర్లించలేదు. ఆయన అప్పటికే వెళ్లిపోయారు[49] – అయితే సమాధి ఖాళీగా ఉండడం అందరూ చూడాలని అతడిలా చేశాడు. దానిని ఎవరును తిరిగిమూయకుండినట్లు ఆ దూత పొర్లించిన రాయిమీద కూర్చుండి యుండవచ్చు.

"ఆ దూత స్వరూపము మెరుపువలెనుండెను, అతని వస్త్రము హిమమంత తెల్లగా ఉండెను" (మత్తయి 28:3). "అతనికి భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారి వలెనుండిరి" (మత్తయి 28:4). భయమువలన వారు నిర్వీర్యులయ్యారు. వారు తేరుకున్నప్పుడు దేవదూతను చాటు చేసుకొనడానికి తోటలోపలి నుండి గడియ పెట్టుకున్నారు. ఇంతకు ఖాళీ సమాధిని కాయడంలో అర్థమేలేదు![50]

## సందేశం

ఖాళీ సమాధి సందర్శకులకొరకు సిద్ధంగా ఉంది. సంఘటనలను దేని తరువాత ఏది జరిగిందని చెప్పలేం; ఈ పాఠంలోను తరువాత పాఠంలోను ఒక విధమైన అమరిక చూపబడింది. దేని తరువాత ఏది జరిగిందనేది అంత ముఖ్యం కాదు. ముఖ్యమయ్యిందేమంటే – యేసు మృతులలోనుండి లేచారు – అనేకులకు ప్రత్యక్షమగుట ద్వారా అది స్థాపించబడింది.

"విశ్రాంతి దినము[51] గడిచిపోయిన తరువాత ఆదివారమున, తెల్లవారుచుండగా," మగ్దలేనే మరియయు వేరొక జయాకోబు యోసేపు తల్లియైన్న మరియయు – యోసేపు, నీకొదేము అనువారు, సమాధి చేయుచుండగా చూచినవారు – సమాధిని చూడ వచ్చిరి (మత్తయి 28:1). వారితోకూడ సలోమేయు యోహన్నయు,[52] యితర స్త్రీలు ఉండిరి. వారు ఆయనకు పూయుటకు సుగంధద్రవ్యాలను తెచ్చారు (మార్కు 16:1; లూకా 24:10).[53]

వారు ఆ తోట సమీపమునకు వచ్చినప్పుడు – "సమాధి ద్వారము నుండి మనకొరకు ఆ రాయిని యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి" (మార్కు 16:3). అవసరం లేకుండగనే వారు తొందరపడ్డారు. వారు అక్కడికి రాగా, "సమాధి ముందర

ఉండిన రాయి దొర్లింపబడి యుండుట చూచారు" (లూకా 24:2). వారు సమాధిలోనికి ప్రవేశించి ఉండవలసిన చోట క్రీస్తు మృత దేహం లేనందుకు ఆశ్చర్యపడ్డారు (లూకా 24:3, 4).[54]

అంతలో, హఠాత్తుగా, "ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలువబడిరి" (లూకా 24:4).[55] వారిని చూచినప్పుడు ఆ స్త్రీలు, "భయపడి ముఖములను" నేల మోపారు (లూకా 24:5ఎ; NLT). వారిలో రాయిని పొర్లించిన దేవదూత "ఒకడు" (మత్తయి 28:2, 5). అతడు వారితో యిలా అన్నాడు,

> మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును (మత్తయి 28:5).
>
> సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు? (లూకా 24:5బి).
>
> ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు[56] (మత్తయి 28:6ఎ).
>
> ఆయన ఇంక గలిలయలో ఉండినప్పుడు – మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు లేవవలసి యున్నదని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడ ... (లూకా 24:6, 7).
>
> రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్లి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి; ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్లుచున్నాడు, అక్కడ మీరు ఆయనను చూతురు;[57] ఇదిగో మీతో చెప్పితిననెను (మత్తయి 28:6బి, 7; మార్కు 16:7 చూడు).

అప్పుడు ఆ స్త్రీలు ప్రభువు యొక్క వాగ్దానాన్ని జ్ఞాపకం చేసికొని (లూకా 24:8) "భయముతోను మహా ఆనందముతోను సమాధి యొద్దనుండి త్వరగా వెళ్లి ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలుప"పరుగెత్తారు (మత్తయి 28:8).[58] "... వారు భయ పడినందున" మార్గములో వారు ఎవరితోను ఏమియు చెప్పలేదు (మార్కు 16:8),[59] అయితే అపొస్తలులు కూడియున్న చోటునకు వారు వచ్చినప్పుడు, "ఈ సంగతులన్నియు పదునొకండుగురు[60] శిష్యులకును తక్కిన వారికందరికిని తెలియజేసిరి" (లూకా 24:9; 22, 23 వచనాలు చూడు).

పరలోకపు వర్తమానికుల వర్తమానాన్ని తెలియజేసేటప్పుడు ఆ స్త్రీల స్వరములలో ఉండే ఉత్సాహాన్ని ఊహించడం కష్టం కాదు. అయితే చింతాజనకంగా, "వారి మాటలు వీరి దృష్టికి వెఱ్ఱి మాటలుగా కనబడెను" (లూకా 24:10, 11).[61] వారు ఒప్పింపబడడానికి యింకను ఎక్కువైన రుజువు కావలసి యుండెను – అది కూడా త్వరలోనే దొరుకుతుంది.

## ముగింపు

స్త్రీల సమాచారాన్ని అపొస్తలులు "నమ్మకున్నారు." క్రీస్తు మరణ సమయంలో, ఆయన మృతులలోనుండి లేస్తాడనే సంగతి ఎవ్వరూ నమ్మలేదు. ఆయనను సమాధి చేసినవారు సయితం నమ్మలేదు. తలుపులు బిగించుకుని లోపల కూర్చుండిన ఆయన శిష్యులే నమ్మలేక పోయారు. ఆయన మృతదేహానికి సుగంధద్రవ్యాలు పూయవచ్చిన స్త్రీలు నమ్మలేక పోయారు. తప్పక, ఆయన శత్రువులు నమ్మలేకున్నారు. H. I. Hester యిలా రాశాడు, "ఆయన తిరిగి బ్రదికియున్నట్టు తన సొంత శిష్యులను ఒప్పించుట పునరుత్థానుడైన ప్రభువుయొక్క తొలి పనియైయున్నది."[62] ఆయన దీన్ని ఎలా సాధించారో ఈ పాఠంలోని రెండో భాగంలో చూద్దాం.

## నోట్సు

ముందు చెప్పిన రూపంలో నీకు ఆ మూడు పాయింట్లు నచ్చక పోయినట్టయితే, శుక్రవారం: విచారం; శనివారం, సందిగ్ధం; ఆదివారం, ఆశ్చర్య సమయం అని ఉపయోగించవచ్చు.

ఈ పాఠ్య భాగమైన తరువాత "పునరుత్థానము ప్రకటించునదేమి" అనే పాఠమును ఉపయోగించు. పునరుత్థానము మీద గత సంచికలో అనేక ప్రసంగాలు ఉన్నాయి. ఉదాహరణకు: లియో బ్యారెన్స్ గారి "కాలి సమాధి యొక్క బలం" అనే పాఠం. ధ్యానం కొరకై నేను సిద్ధపరచిన "ఆయన లేచెను" అనే పాఠం.

పునరుత్థానం మీద ప్రసంగానికి పలు లేఖనాలను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు?" (లూకా 24:5). "రండి ప్రభువు పండుకొనిన స్థలము చూడుడి" (మత్తయి 28:6; KJV). ''పునరుత్థానము బయలుపరచునదేమి.'' పునరుత్థానం ఏమి తెలుపుతుందో తెలియజేయడానికి నేను తెరువబడిన సమాధి దగ్గర ఉన్న స్త్రీ మరియు దేవదూత దృశ్యాన్ని ఉపయోగించాను.

సువార్తకు కీలకమైన మూడు ప్రధాన వాస్తవాలు ప్రభువు యొక్క మరణము, సమాధి, పునరుత్థాన మనేవి. – ఆయన సమాధి మీద ప్రసంగం చేశావా?

"కష్టం – మనిషిలోని ఉత్తమమైనదాన్ని, హీనమైనదాన్ని వెలుపలికి తెస్తుంది." బహిరంగ శిష్యులు, రహస్య శిష్యులు అనేవాటి మధ్య తారతమ్యాలను చూడవచ్చు. నీకొదేము శీలం మీద ప్రసంగించవచ్చు.

---

సూచనలు

[1]ఇది రెండు భాగాల పాఠం ఒకదానిగానే చేయవచ్చు. [2]"సిలువ చెంత స్త్రీలు" అనే అనుబంధపు పాఠమును చూడు. [3]సబ్బాతు దినాన సిలువపై శవాలను ఉంచితే, సబ్బాతునే అది అపవిత్ర పరచును అను నమ్మిక యూదుల్లో అనేక

మంది రచయితలు పేర్కొన్నారు. [4]ఒక పస్కా పండుగ దినం వెంట ఏడు దినాల పులియని రొట్టెల పండుగ వస్తుంది. క్రొత్తనిబంధన కాలం వచ్చేటప్పటికి ఆ రెండును ఒకటిగానే భావించబడి, కుదించబడ్డాయి. [5]సిలువను గూర్చిన వివరణను రివ్యూవు చేయి. [6]ఇది దాదాపు రోమా సైనికులందరికి నేర్పించబడే ప్రాణానికి ముప్పుతెచ్చే గాయము (William D. Edwards, Wesley J. Gabel, and Floyd E. Hosmer, *"On the Physical Death of Jesus Christ,"* Journal of the American Medical Association (21 March 1986): 1460. [7]R. C. Foster, *Studies in the Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 1286. [8]క్రీస్తు ప్రభువు ఎముకలలో ఒకటైనను విరువబడలేదనే వాస్తవం – పస్కా పశువును సూచించినది కూడా నెరవేర్చబడింది "క్రీస్తు జీవితం 6"ను చూడు. [9]*The Physical Cause of the Death of Christ*, William Stroud ఈ తీర్మానానికి వచ్చాడు. Edwards, Gabel and Hosmer పలువైద్యావకాశాలు ప్రస్తావించ బడ్డాయి, 1463. [10]1 యోహాను 5:6, 8లోని నీరు క్రీస్తు బాప్తిస్మానికిని, రక్తము ఆయన మరణానికిని సూచనగా ఉన్నట్టు భావించబడింది (J. W. Roberts, *The Letters of John,* The Living Word Commentary Series, ed. Everett Ferguson [Austin, Tex: R. B. Sweet Co., 1968], 129-33).

[11]క్రీస్తు పునరుత్థానాన్ని కాదనగోరేవారు ఆయన మరణించలేదని "The Swoon Theory" అనేదాన్ని చెప్ప ప్రయత్నించారు. [12]Edwards, Gabel, and Hosmer, 1463. [13]"యూదులు" అనే ప్రయోగం యిక్కడ సాధారణంగా యూదయ మనుష్యులు అని అర్థమొస్తుంది. [14]Alfred Edersheim, *The Life and Times of Jesus the Messiah,* New Updated Version (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 898. [15]యోహాను 9:22 పై కామెంట్స్ చూడు. [16]యేసు మరణించాలని తీర్మానం జరిగినప్పుడు యోసేపు అక్కడ లేడని దీని భావమా? కావాలని అతడు మానుకొని యుండవచ్చు. – మనకు వివరాలు చెప్పబడలేదు. [17]James Stalker, *The Trial and Death of Jesus Christ* (New York: A. C. Armstrong and Son, 1909), 310-11. [18]యోహాను 3:1–21 పై వ్యాఖ్యానాన్ని "క్రీస్తు జీవితం, 1"లో చూడు. యోహాను 7:50–52ల పై "క్రీస్తు జీవితం, 4"ను చూడు. [19]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 734. [20]ప్రభువు శరీరంలో నుండి మేకులు ఎప్పుడు ఎలా తొలిగింపబడ్డాయో మనకు తెలియదు. ఈ విషయం కామెంట్ చేయకుండడం అవసరం.

[21]చారిత్రిక, పురాతనవస్తు శాస్త్ర సంబంధమైన రుజువులు John McRay, *Archaeology and the New Testament* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 206-17 ఆ చోటును గూర్చి యివ్వబడ్డాయి. [22]"అంతకు ముందు ఆ సమాధిలో ఎవరూ పెట్టబడలే"దన్న వాస్తవం, లేపబడిందెవరు అనే దాన్ని సందేహం లేకుండ స్థాపించుతుంది. [23]కొండలోనికి తొలువ బడిన సమాధి అంటే, దానికి ఒకే ద్వారం ఉందనేది నిస్సందేహం. [24]అరిమత్తయియ అనే పేరుతో యోసేపు గుర్తించబడ్డాడంటే: 1. అతడు అక్కడ నివసిస్తున్నాడని అర్థం కానవసరం లేదు. అది నజరేయుడగు యేసు అనే రూపంలో కూడా కావచ్చు. 2. యెరూషలేములో పాతిపెట్టబడడమంటే, కొంత ఘనత దానికి అంటి యుండవచ్చు. [25]ఆ సమాధి తాత్కాలికమైనదిగా ఉద్దేశింపబడినట్టు యోహాను 19:42; 20:13 సూచిస్తున్నాయి. సబ్బాతు తరువాత ఆయన దేహాన్ని వేరొక చోటుకు మార్చాలని అతడు తలంచాడు కాబోలు. [26]యోహాను 19:40; 20:5 నార వస్త్రాలను గూర్చి మాట్లాడుతున్నాయి. యోసేపు కొన్న "నారవస్త్రం" (మార్కు 15:46) అవసరమునకు తగినట్టు చింపబడిందేమో … . [27]తాను తెచ్చిన సుగంధ ద్రవ్యాలను బట్టి, నీకొదేము కూడా యోసేపువలె ధనవంతుడై యుండవచ్చు "క్రీస్తు జీవితం 6లో" చూడు. [28]ఈ రాళ్లు పెద్దవి, చదునైనవి గుండ్రముగా ఉండేవి. రాతిలో తొలువబడిన వాటికి మూతలుగా యివి ఉద్దేశింపబడేవి (మార్కు 16:3 చూడు). రాతిని పొర్లించడంలో యోసేపుకు నీకొదేము సహాయంగా ఉండాడు. [29]క్రీస్తు పునరుత్థానం తరువాత యోసేపు నీకొదేము సంగతి ఏమైయుంటుంది? క్రీస్తు మృతదేహాన్ని పాతిపెట్టడానికి ఎంతో రిస్కు తీసికొన్నవారు గొప్ప క్రైస్తవులుగా మారి ఉండవలసింది – అయితే క్రొత్తనిబంధన వారిని గూర్చి ఆ తరువాత ప్రస్తావించినట్టులేదు. [30]సలోమే (యాకోబు యోహానుల తల్లి) సిలువచెంతనున్న స్త్రీలతో కూడ ఉంది (మార్కు 15:40). అయితే ఆమె వారితో సమాధి యొద్దకు వెళ్లినట్టులేదు. ఎందుకో తెలియదు.

[31]B. S. Dean, "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన" అనే రచనను చూడు. [32]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 223. [33]పిలాతును గూర్చి మనం ఏమి చెప్పదలచుకున్నా, అతడు తన ప్రజలకు అందుబాటులోనే ఉన్నాడు. యూదుల నాయకులను అతడు ఉదయం కలిసికున్నాడు (మార్కు 15:1); రోజంతా వారి విన్నపాలను వింటూనే ఉన్నాడు (యోహాను 19:21, 31; మార్కు 15:43లను చూడు)

చీకటిపడిన తరువాత అతని కలసికొన్నారు. [34]"మూడు రోజు"లని యూదుల నాయకులు మాట్లాడినది, "యోనాను గూర్చి" ప్రభువు పలికిన దాన్ని మనస్సులో ఉంచుకొని కాబోలు (మత్తయి 12:39, 40) దేవాలయాన్ని పడగొట్టితే కట్టుదుననే సందర్భంలో (యోహాను 2:19) కూడా యిది ప్రస్తావించబడింది. [35]"మూడు దినముల తరువాత" అనే దాన్ని "మూడవ దినమువరకు" అని ఆ నాయకులు అర్థం చేశారని గుర్తించాలి. మూడు నిండు దినాలు ఆయన సమాధిలో ఉండడమైతే, "నాల్గవ దినం వరకు" అనే వారే. "యేసు ఏ దినాన మరణించారు?" అనే చర్చను చూడు. [36]పునరుత్థానం తరువాత ప్రధాన యాజకులు కావలివారికి లంచమిచ్చి అబద్ధం చెప్పమన్నారు విషయం గవర్నరు చెవికి వెళ్లితే, వారికి యిబ్బంది కలుగకుండా చూస్తామని మాట యిచ్చారు (మత్తయి 28:11–13, 14). గవర్నరుతో రోమా కావలివారికి తంటా ఉండేది, యూదుల కావలివారికి కాదు (Foster, 1310). [37]వారు దీన్ని భద్రంచేయలేకపోతే, జరిగిన కార్యమంతటిలో పాయింటే ఉండేది కాదు (Ibid., 1311). [38]Richard Rogers, *The Life of Christ and His Teaching* (Lubbock, Tex.: Sunset International Bible Institute External Studies Department, 1995), 101. [39]ఈ పనికి ఎంతమంది సైనికులు నియమించబడ్డారో మనకు తెలియదు; అయితే ఒక్కడు – కాదన్న సంగతి మాత్రం మనకు తెలుసు (మత్తయి 28:4); ఇద్దరి కంటెను ఎక్కువ మంది ఉన్నట్టుకూడా మనకు తెలుసు (28:11). సిలువవేయడానికి నలుగురు నియమింపబడ్డారు (యోహాను 19:23). ఇక్కడకూడా అంతమందేనేమో. పేతురుకు కావలియున్నప్పుడు నలుగురు నలుగురుగా డ్యూటీ చేస్తున్నట్టు కన్పిస్తుంది (అపో. 12:4). [40]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 342.

[41]మార్కు 16:9లోని ప్రతిపాదన ఆది సంఘం ఏది గ్రహించి విశ్వసించిందో – దాన్ని తెలుపుతుంది. క్రీస్తు ఆదివారమున లేచారనేది క్రైస్తవ విశ్వాసానికి కేంద్రమైయుంది. పాతనిబంధన క్రింద ఏడవ దినము, సబ్బాతు "ప్రత్యేకమైన" దినం (నిర్గమ. 20:8–11). క్రొత్తనిబంధన క్రింద, ఆదివారము, ప్రత్యేకమైన దినము, అది "ప్రభువు దినం" (ప్రకటన 1:10) ఈ దినాన ఆది సంఘం ఆరాధించడానికి కూడుకొనేది (1 కొరింథీ. 16:1, 2; అపో. 20:7). [42]స్త్రీలు మార్గ మధ్యములో ఉండగానే దేవదూత రాయిని తొలిగించి ఉండవచ్చుననే విషయాన్ని మత్తయి 28:1–8 సూచిస్తుందని కొందరు రచయితలు నమ్ముతారు – సమాధి తెరవబడకముందే యేసు పునరుత్థానుడై యుండవచ్చునని అంటారు. ఈ తీర్మానం సరియైనదైతే ఆదివారమున తెల్లవారు జాముననే పునరుత్థానుడైయుండవచ్చు. [43]ఈ సంచికలో లూకా 23:43 పై వ్యాఖ్యానాలను చూడు. [44]క్రీస్తు రాకడవరకు సజీవులైయుండువారి దేహాలు శరీర సంబంధమైన వాటి నుండి ఆత్మ సంబంధమైనవిగా మార్చబడతాయి (1 కొరింథీ. 15:50–53; 42–44 వచనాలు) ప్రభువు భౌతిక దేహానికి ఆరోహణంలో ఆలాటి జరిగియుంటుంది (యోహాను 20:19). "క్రీస్తు పునరుత్థాన దేహం" అనే పాఠం చూడు. [45]Robert Duncan Culver, *The Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 267. [46]పునరుత్థానమందు క్రీస్తు లేపబడ్డారు (యోహాను 2:22; 21:14; రోమా 4:25; 6:4; 8:34; 1 కొరింథీ. 15:4). "దేవుడు ఆయనను లేపెను" (అపో. 2:24). అందులో ప్రభువు పాత్రకూడా సూచింపబడింది (యోహాను 10:17, 18). పునరుత్థానంలో పరిశుద్ధాత్మ పాత్రను పౌలు సూచించాడు (రోమా 8:11; 1:4). వీటిలో ఏ తంటాలేదు. [47]ఆయన పునరుత్థానాన్ని గూర్చిన అనేక వివరాలు మనకు యివ్వబడలేదు (యోహాను 11:44, మరియు యోహాను 20:19, 26 NIV) చూడు. [48]Peter Marshall, *The First Easter,* ed. Catherine Marshall (New York: McGraw-Hill Co., 1959), 128-29. [49]ప్రభువు సమాధిలోనుండి వచ్చినప్పుడు తొలి దర్శనం కావలివారికి యిచ్చి యుండాలికదా, సువార్త రచనలు వారిని గుర్తించకపోయి ఉండవచ్చు. పునరుత్థానుడైన తరువాత ఆయన మొదట ప్రత్యక్షమయ్యింది మగ్దలేనే మరియకు అన్నట్టు సువార్త రచనలన్నాయి (మార్కు 16:9; యోహాను 20:1–18 చూడు). [50]మత్తయి 28:11–15 సైనికులు ఏమి చేశారో తెలుపుతుంది.

[51]"విశ్రాంతి దినపు అంతములో" అని KJVలో ఉంది. అందునుబట్టి ఇద్దరు స్త్రీలు సమాధిని దర్శించుటకు ముందు మరొక విశ్రాంతి దినమును పొందికలో చేర్చారు. కాని నేడు తర్జుమా దారులు "విశ్రాంతి దినము గడిచిపోయిన తరువాత" అనే దానిని అంగీకరిస్తారు. [52]గలిలయలో ప్రభువుకు పరిచర్య చేసినవారిలో యోహన్న ఉంది (లూకా 8:3) "క్రీస్తు జీవితం, 2లో" చూడు. [53]మగ్దలేని మరియ సమాధిని చేరుకున్న తరువాత, పేతురు యోహానులను తీసికొని వచ్చుటకు పరుగెత్తెను. [54]వారు "నారవస్త్రాలు" చూచి ఉంటారు గాని దేహాన్ని చూడలేదు (యోహాను 20:5). [55]తరచుగా సువార్త రచనల్లో ఒకటి ఒకడని, మరొకటి యిద్దరని అనడం జరుగుతుంది లూకా "యిద్దరు" అంటాడు (లూకా 24:4), మార్కు మత్తయి ఒకడు అంటారు (మార్కు 16:5; మత్తయి 28:5). ఆ యిద్దరిలో మాట్లాడే వానినే గుర్తించినట్టు కన్పిస్తుంది. [56]ఆయన చెప్పినదానికి సంబంధించి మత్తయి 16:21; 17:23; 20:19; 26:32 చూడు. వీటిలో తొలి రెండు వచనాలు

లూకా 24:6, 7లోని దేవదూత ప్రతిపాదనకు కూడా వర్తిస్తాయి. [57]తాను గలిలయలో వారిని కలిసికొంటానని ప్రభువువారికి వాగ్దానం చేశారు (మత్తయి 26:32). కలిసికొనే చోటును కూడా ఆయన సూచించారు (మత్తయి 28:16). [58]ఏదో యొక చోట ప్రభువు ఆ స్త్రీలకు ప్రత్యక్షమయ్యారు (మత్తయి 28:9, 10) అది ఎప్పుడో మనం ఖచ్చితంగా చెప్పలేం. [59]దేవదూత ఎవరికి చెప్పమని ఆజ్ఞాపించాడో వారికి తప్ప మరెవ్వరికి ఏమియు చెప్పలేదంటే మార్కు 16:8; లూకా 24:9లో సమస్య లేదు. [60]యూదా వెళ్లిన తరువాత మిగిలిన అపొస్తలులనే "పదనొకండుగురు"గా సూచింప బడింది (మార్కు 14:17). వారికి గతంలో అపొస్తలులనే గొప్ప బిరుదు ఉండేది.

[61]శిష్యులకు స్త్రీలు సందేశమిచ్చినప్పుడు క్లెయొపా వారితో ఉన్నాడు (లూకా 24:22, 23). "మాతోకూడ ఉన్నవారిలో కొందరు సమాధియొద్దకు వెళ్లి ఆ స్త్రీలు చెప్పినట్టు కనుగొనిరిగాని, ఆయనను చూడలేదని ఆయనతో చెప్పిరి" (లూకా 24:24). స్త్రీల వర్తమానం విన్నతోడనే కొందరు సమాధి యొద్దకు వెళ్లినట్టున్నారు. పేతురు యోహానులు ఖాళీ సమాధిని చూచి వచ్చారనడానికి యిది లూకా సందేశం కావచ్చు (యోహాను 20:1–10). [62]Hester, 225.

